సంపుటి :02 సంచిక :84 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

మంగళవారం 13, మే 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 27

గరిష్ఠం : 38

## నిఘా నీడలో ఓరుగల్లు

- ప్రపంచ సుందరీమణుల పర్యటనకు వేయి మంది పోలీసులతో భద్రత
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వెల్లడి
- అదనంగా మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆదేశాలు

03



# అసలేం జరిగింది?

- చర్చనీయమైన జోగంపల్లి చౌక దుకాణం డీలర్ నియామకం అంశం
- రంగంలోకి ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా డీలర్ నియామకం జరగటంపై ఆరా
- వెలుగులోకి వస్తున్న పలు ఆసక్తికర విషయాలు
- 'అక్షరదర్బార్' కథనం కలకలం



వదిన స్థానంలో మరదలు!

- రేషన్ దుకాణం డీలర్ మార్పులో నిబంధనలకు నీళ్లు
- కొనసాగుతున్న డీలర్ స్థానంలో మరొకరి నియామకం

05

జోగంపల్లి గ్రామంలోని చౌక దుకాణం డీలర్ ఉండగానే ఆ డీలర్ స్థానంలో మరో డీలర్ నియామకం జరగటం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది. కొనసాగుతున్న డీలర్ స్థానంలో అధికారులు ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి మరొకరిని డీలర్ గా నియమించడం వెనుక అసలేమి జరిగిందనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ అంశంపై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగారు. కొనసాగుతున్న డీలర్ స్థానంలో నోటిఫికేషన్ వంటిదేమీ లేకుండానే ఇంకొకరు డీలర్ గా నియామకం కావటంలో మతలబు ఏమి జరిగి ఉంటుందని ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నట్లు తెలిసింది.

- అక్షరదర్బార్, హనుమకొండ



# తారలు దిగివచ్చే వేళ!

- 'ఓరుగల్లు'కు ప్రపంచ సుందరీమణులు
- రెండు బృందాలుగా మిస్‌వరల్డ్ పోటీదారులు
- ఒక బృందం వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట సందర్శన
- మరో బృందం రామప్ప ఆలయానికి..
- రెండుచోట్లా ఏర్పాట్లు పూర్తి
- పర్యటన నేపథ్యంలో పోలీసుల భారీ బందోబస్తు

02

ప్రపంచ సుందరీమణులు ఓరుగల్లుకు వచ్చే వేళైంది.. బుధవారం రెండు బృందాలుగా అందాల భామలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు.. ఒక బృందం శతాబ్దాల చరిత ఉన్న వేయి స్తంభాల గుడి, వరంగల్ కోటను సందర్శించనున్నారు. మరో బృందం యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని తిలకించనున్నారు. సుందరీమణుల పర్యటన సందర్భంగా వరంగల్, హనుమకొండ, ములుగు కలెక్టర్లు డాక్టర్ సత్యశారద, ప్రావీణ్య, దివాకర్ పర్యవేక్షిస్తున్నారు. బందోబస్తు ఏర్పాట్లను వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, ములుగు ఎస్పీ శబరీశ్ చూసుకుంటున్నారు. పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. - అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి



## ఆలయ సిబ్బందికి నోటీసులు

- జారీ చేసిన దేవదాయ శాఖ
- సీనియర్ అసిస్టెంట్, అర్చకుడికి నోటీసులు ఇచ్చిన ఈఓ
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్

05



## భక్తుల భద్రతకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిద్ధం

- రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి అరవింద కుమార్

03

అక్షర దర్బార్






# తారలు దిగి వచ్చే వేళ!

## ‘ఓరుగల్లు’కు ప్రపంచ సుందరీమణులు

- రెండు బృందాలుగా మిస్‌వరల్డ్ పోటీదారులు
- ఒక బృందం వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట సందర్శన
- మరో బృందం రామప్ప ఆలయానికి..
- రెండుచోట్లా ఏర్పాట్లు పూర్తి
- పర్యటన నేపథ్యంలో పోలీసుల భారీ బందోబస్తు

ప్రపంచ సుందరీమణులు ఓరుగల్లుకు వచ్చే వేళైంది.. బుధవారం రెండు బృందాలుగా అందాల భామలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు.. ఒక బృందం శతాబ్దాల చరిత ఉన్న వేయి స్తంభాల గుడి, వరంగల్ కోటను సందర్శించనున్నారు. మరో బృందం యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని తిలకించనున్నారు. సుందరీమణుల పర్యటన సందర్భంగా వరంగల్, హనుమకొండ, ములుగు కలెక్టర్లు డాక్టర్ సత్యశారద, ప్రావీణ్య, దివాకర్ పర్యవేక్షిస్తున్నారు. బందోబస్తు ఏర్పాట్లను వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, ములుగు ఎస్పీ శబరీశ్ చూసుకుంటున్నారు. పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. _ అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

### ముస్తాబైన వేయి స్తంభాల గుడి..

ప్రపంచ సుందరీమణులు వేయిస్తంభాల గుడిని సందర్శించనున్న నేపథ్యంలో అధికారులు ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. బ్యూటీలు బస్సు దిగి నడిచే ఆలయానికి వచ్చే మార్గంలో గ్రీన్ కార్పెట్ వేశారు. ఆలయంలో పచ్చందాలు ఉట్టిపడేలా పూల మొక్కలు, పూల కుండీలు ఉంచారు. ఆలయం మిరుమిట్లు గొలిపేలా సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. సుందరీమణులకు కళాకారుల ప్రదర్శనలు, వాద్యకారుల మంగళవాద్యాల చప్పుళ్ల మధ్య ఘనస్వాగతం పలుకనున్నారు. ఆలయ అర్చకులు సుందరీమణులకు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేయనున్నారు. సుందరీమణులు సుమారు గంట పాటు ఆలయం లోనే ఉంటారు. వారి పర్యటన నేపథ్యంలో పోలీసుశాఖ మొత్తం 1,200 మందిని బందో బస్తుకు కేటాయించింది. సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తును పర్యవేక్షించనున్నారు.

### వరంగల్ కోటలో 3డీ మ్యాపింగ్ ప్రొజెక్షన్లు..


సుందరీమణులు వరంగల్ ఖిల్లాను సందర్శించనున్న నేపథ్యంలో అధికారులు కోట శిల్పాల వద్ద 3డీ మ్యాపింగ్ ఏర్పాటు చేశారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతిష్ఠాత్మకంగా ఈ సాంకేతికతను సమకూర్చింది.

### రామప్ప వద్ద ఏర్పాట్లు పూర్తి..

సుందరీమణుల రెండో బృందం రామప్ప ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అధికారులు ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. తొలుత బస్సులో సుందరీమణులు 5 గంటల 30 నిమిషాలకు ఆలయ పడమర గేటు వద్దకు చేరుకోనున్నారు. వారికి పర్యాటక అధికారులు, గిరిజన కళాకారులు ఘన స్వాగతం పలుకనున్నారు. అనంతరం సుందరీమణులు ఆలయ శిల్పకళా సౌందర్యాన్ని వీక్షించనున్నారు. తర్వాత రెండు బృందాలుగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. రాత్రి పేరిణి నృత్యకారుల ప్రదర్శనను తిలకిస్తారు. తర్వాత ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్‌లో విందు ఆరగించి, తిరిగి హైదరాబాద్‌కు బయల్దేర తారు. ఆలయాన్ని ఇప్పటికే మిస్ ఇండియా నందిని గుప్తా సందర్శించారు. ఆమె ఆలయాన్ని సందర్శిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు సుందరీమణుల పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ములుగు ఎస్పీ డాక్టర్ శబరీశ్ తెలిపారు. బందోబస్తు విధుల్లో ఒక అడిషనల్ ఎస్పీ, ఒక ఏఎస్పీ, ఇద్దరు డీఎస్పీ లు, 14 మంది సీఐలు, 43 మంది ఎస్ఐలు, 127 మంది ఏఎస్ఐ/హెచ్ సీలు, 360 మంది కానిస్టేబుళ్లు, 160 మంది మహిళా కానిస్టేబుళ్లు, 54 మంది హోంగార్డులు, 113 మంది టీజీఎస్పీ కానిస్టేబుళ్లు, 125 మంది స్పెషల్ పార్టీ కానిస్టేబుళ్లు ఉంటారని వెల్లడించారు. అలాగే వెయ్యి మంది ప్రభుత్వ అధి కారులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని వెల్లడించారు. ఎలాంటి అవాంఛ నీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తు ఉంటుందన్నారు.



ప్రపంచ సుందరీమణులు రెండు బృందాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఒక బృందం వేయిస్తంభాల గుడి, వరంగల్ ఖిల్లాను సందర్శించనుండగా, మరో బృందం రామప్ప ఆలయాన్ని సందర్శించనున్నారు. సుందరీమణుల బృందం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ప్రత్యేక వాహనాల్లో బయల్దేరనున్నారు. వీరిలో ఒక బృందంలోని అందాల భామలు సాయంత్రం 4:35 గంటలకు హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు చేరుకుంటారు. తర్వాత హోటల్ నుంచి బయల్దేరి సాయంత్రం 5:45 గంటలకు వేయి స్తంభాల ఆలయానికి చేరుకుంటారు. అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:40 వరంగల్ ఖిల్లాకు చేరుకుంటారు. తర్వాత హోటల్ కు చేరుకుంటారు. డిన్నర్ తర్వాత తిరిగి హైదరాబాద్ కు బయల్దేరతారు. ఏర్పాట్లను వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్ పర్యవేక్షిస్తున్నారు. వరంగల్, హనుమకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. సుందరిమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



# మల్లక్కపేట ఆలయ సిబ్బందికి నోటీసులు

**సీనియర్ అసిస్టెంట్, అర్చకుడికి నోటీసులు ఇచ్చిన ఈఓ**

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం మల్లక్కపేట అభయాంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న అక్రమాలను అక్షర దర్బార్ పత్రిక జగన్నాటకం అనే కథనంతో ప్రచురించిన విషయం తెలిసింది. దానిపై దేవదాయ శాఖ అధికారులు ఆలయ అర్చకుడు జగన్నాథ ఆచార్యులకు, సీనియర్ అసిస్టెంట్ రమేష్ కు మంగళవారం నోటీసులు జారీ చేసినట్లు ఆలయ ఈఓ వెంకటయ్య తెలిపారు.

**24 గంటల లోపు సమాధానం చెప్పాలి : ఈవో వెంకటయ్య**

అక్షర్ దర్బార్ పత్రికలో వచ్చిన కథనానికి స్పందిస్తూ ఈఓ వెంకటయ్య 9 ప్రశ్నలతో అర్చకుడికి, సీనియర్ అసిస్టెంట్ కు నోటీసులు జారీ చేసి దానిపై 24 లోపు సమాధానం చెప్పాలని చెప్పినట్లు అక్షర దర్బార్ పత్రిక విలేఖరికి తెలిపారు. ఈనెల 25వ తారీఖున వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.






# గుడిసెలను తొలగించాలి

**- ప్రభుత్వ భూమిని కాపాడాలని దళితుల ఆందోళన**

అక్షరదర్బార్, గణపురం: ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలిసిన గుడిసెలను తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని దళితులు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన జరిపారు. చెల్పూర్ - పెద్దాపూర్ మెయిన్ రోడ్ లో ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమంగా గుడిసెలు వేశారని, భూ కబ్జాకు పాల్పడ్డారని పేర్కొంటూ ఇటీవల ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలిసిన గుడిసెలను, ఇతర కట్టడాలను తొలగించడంలో అధికారులు చొరవ చూపటం లేదని ఆరోపించారు. గుడిసెలను తొలగించి ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరారు. కబ్జాలో భాగంగానే ప్రభుత్వ భూమిలో గుడిసెలు వెలిశాయని తెలిపారు. తమ గ్రామంలోని దళితులు కొందరు సమీపంలోని మాధవరావుపల్లి గ్రామం వద్ద ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే తొలగించారని గుర్తు చేశారు.

# అసలేం జరిగింది?

**చర్చనీయమైన జోగంపల్లి చౌక దుకాణం డీలర్ నియామకం అంశం**

- రంగంలోకి ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా డీలర్ నియామకం జరగటంపై ఆరా
- వెలుగులోకి వస్తున్న పలు ఆసక్తికర విషయాలు
- 'అక్షరదర్బార్' కథనం కలకలం

**అక్షరదర్బార్, హనుమకొండ :**

జోగంపల్లి గ్రామంలోని చౌక దుకాణం డీలర్ ఉండగానే ఆ డీలర్ స్థానంలో మరో డీలర్ నియామకం జరగటం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది. కొనసాగుతున్న డీలర్ స్థానంలో అధికారులు ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి మరొకరిని డీలర్ గా నియమించడం వెనుక అసలేమి జరిగిందనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ అంశంపై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగారు. కొనసాగుతున్న డీలర్ స్థానంలో నోటిఫికేషన్ వంటిదేమీ లేకుండానే ఇంకొకరు డీలర్ గా నియామకం కావటంలో మతలబు ఏమి జరిగి ఉంటుందని ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నట్లు తెలిసింది.



**- విమర్శల వెలువ**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం జోగంపల్లి గ్రామంలో ఓ చౌక దుకాణం డీలర్ ఉండగానే ఆ డీలర్ స్థానంలో ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి రెవెన్యూ అధికారులు మరొకరిని డీలర్ గా నియమించటంపై సోమవారం 'వదిన స్థానంలో మరదలు!' శీర్షికన 'అక్షరదర్బార్' పత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం రెవెన్యూ శాఖలో కలకలం రేపింది. స్థానికంగానూ తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రధానంగా రెవెన్యూ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చేసిన ఈ వ్యవహారంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. అయితే రెవెన్యూ అధికారులు జోగంపల్లి గ్రామంలోని చౌక దుకాణం డీలర్ గా చెక్క రజిత కొనసాగుతుండగా కొద్ది నెలల క్రితం ఆమె ఉండగానే రజిత స్థానంలో ఇదే దుకాణం డీలర్ గా చెక్క రమ్య డీలర్ గా నియామకం అయ్యారు. గతంలో డీలర్ గా పనిచేసిన రజితకు.. రమ్య మరదలు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక రేషన్ దుకాణం డీలర్ చనిపోతే వారసుల్లో ఒకరిని నియమించే అవకాశం ఉంది. అయితే ఇక్కడ రజిత డీలర్ గా కొనసాగుతుండగానే మరదలు ఆమె స్థానంలో రమ్యను డీలర్ గా రెవెన్యూ అధికారులు నియమించారు. నోటిఫికేషన్ వంటిదేమీ లేకుండా పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా రజిత స్థానంలో రమ్యను డీలర్ గా నియమించిన అధికారులు తమ రూటే సెప'రేట్' అని చాటినట్లు కనపడుతుంది. ఈ అక్రమ భాగోతంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రజిత ఉండగానే ఆమె స్థానంలో రమ్యను డీలర్ గా అధికారులు నియమించటంపై కొందరు ఇప్పటికే నిఘా విభాగాల అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై సమాచార హక్కు చట్టం ద్వారా రెవెన్యూ కార్యాలయాల్లో కొందరు దరఖాస్తులను కూడా అందజేయగా సమాచారం అందలేదని తెలిసింది.

**- రంగంలోకి నిఘా విభాగాలు**

తాజాగా ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలిసింది. డీలర్ ఉండగానే ఆ డీలర్ స్థానంలో మరొకరు డీలర్ గా నియామకం కావటం, ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ఉందనే సమాచారాన్ని లోతుగా సేకరిస్తున్నట్లు తెలిసింది. రజిత స్థానంలో రమ్యను డీలర్ గా నియామకానికి జరిగిన ప్రతిపాదన నుంచి మొదలుకొని నియామకం పూర్తయ్యే వరకు ఎవరెవరు సహకరించారు, ఈ వ్యవహారం వెనుక డబ్బు చేతులు మారిందా? ఇంకేమీ జరిగింది? అనేది కూడా నిఘా విభాగాల అధికారులు కూపీ లాగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు సివిల్ సప్లై అధికారుల సహకారం కూడా అక్రమార్కులకు లభించిందని వెలుగులోకి వస్తున్నట్లు తెలిసింది.

# ఈ జీవితం ప్రజాసేవకే అంకితం

**- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**



అక్షరదర్బార్, వరంగల్: ఈ జీవితం ప్రజా సేవకే అంకితం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. మంగళవారం వరంగల్ ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. వరంగల్ క్యాంప్ కార్యాలయం, హనుమకొండ రాంనగర్ లో  తాను అందుబాటులో లేకుంటే తన సిబ్బంది ఎల్లవేళలా ఉంటారని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బిర్యానీ టీం

అక్షర దర్బార్, కాటారం :మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో లేతకారి మల్లయ్య స్మారకంగా కాళేశ్వరం గ్రామస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీల్లో మంగళవారం రెండు జట్లు ఫైనల్ లో తలపడగా బిర్యాని టీం గెలుపొందగా అలాగే రన్నరప్ గా ఉడాన్ టీం నిలిచిందని టోర్నమెంట్ నిర్వాహకుడు లేతకారి రాజబాపు వెల్లడించారు. ప్రథమ బహుమతి బిర్యానీ టీంకు రూ. 10016 ప్రైజ్ మనీ, రన్నరప్ గా నిలిచిన ఉడాన్ టీంకు రూ.5016 నగదును కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ, ఈధుల శాంతమ్మ అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు రేవెల్లి రాకేష్,లక్ష్మి



స్వామి, ఆనంద్, సృజన్, సమీర్ లు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA  RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915

# సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

**- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ**

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: దేశవ్యాప్తంగా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సీపీఎం) జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ అన్నారు. ఈ పార్టీ వెంకటాపురం మండల కమిటీ సమావేశం కుమ్మరి శీను అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న సాంబశివ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ నియంత పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, సార్వత్రిక సమ్మెలో సకల కార్మికులు భారత దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం అవుతున్నారని అన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నూతన కార్మిక కోడ్ ల పేరుతో నాలుగు కోడ్ లను తీసుకోవచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మికులను టార్గెట్ చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కును, ప్రశ్నించే హక్కును, ఉద్యోగ భద్రత హక్కులను, జీతాలు పెంచుకునే హక్కులను, యూనియన్స్ పెట్టుకొనే హక్కులను అన్నివిధాలుగా కార్మికులకు తీవ్రంగా నష్ట పరిచే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని జరుగుతున్న ఈ సమ్మె ను జయప్రదం చేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికులను, ఉద్యోగస్తులను దోపిడీ చేస్తూ లాభాలు గడిస్తున్న కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి



గ్యానం వాసు, మండల కమిటీ సభ్యులు కుమ్మరి శీను, కట్ల నర్సింహ చారి, చిట్టెం ఆదినారాయణ,కంటెం సత్యం, తోట నాగేశ్వరరావు, జమ్మిడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.






# నిఘా నీడలో ఓరుగల్లు

- **ప్రపంచ సుందరీమణుల పర్యటనకు వెయ్యి మంది పోలీసులతో భద్రత**
- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడి**
- **అదనంగా మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆదేశాలు**

అక్షరదర్బార్, హనుమకొండ: పోలీసుల భారీ భద్రత నడుమ ప్రపంచ సుందరీమణుల బుధవారం పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా రేపు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలావరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై సీపీ సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని, ఇందులో ముగ్గురు డీసీపీలు, ఒక అదనపు డీసీపీ, 11 మంది ఏసీపీలు, 32మంది ఇన్ స్పెక్టర్లు, ఎస్ఐలు 81, ఏఎస్ ఐ/హెడ్‌కానిస్టేబుళ్లు, 155, కానిస్టేబుళ్లు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హోంగార్డ్స్ 210 మందితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# భక్తుల భద్రతే ముఖ్యం

- **సరస్వతీ నది పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది**
- **రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్**

అక్షర దర్బార్, కాటారం:కాళేశ్వరం లో ఈనెల 15 నుండి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు.మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి వివిపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీ



లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి నదీ పుష్కరాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత, అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డీఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్డీ ఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24X7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం (ఎన్డీఆర్ఎఫ్) మరియు రాష్ట్ర విపత్తుల స్పందనా దళం (ఎస్డీఆర్ఎఫ్) బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్య నారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి సతీశ్ కుమార్, తెలంగాణ రీజన్ ఎన్డి ఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల ఆస్పత్రికి వైద్య పరికరాలు అందజేత



అక్షర దర్బార్ మల్హర్ : మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కాపురంలో ఓసిపి బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సిఎస్ఆర్ నిధులతో రూ.2 లక్షల విలువ చేసే వైద్య పరికరాలను ఏఎంఆర్ జనరల్ ఫిజీషియన్ శ్రీకాంత్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి వినయ్ భాస్కర్ కు అందజేశారు. పరికరాల్లో ఈసీజీ మిషన్, ఫ్రిడ్జ్, నెబ్లైజర్, కంప్యూటర్, ప్రింటర్, వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సి బిపి కెమికల్స్, ఎక్సేరే ఫిలిమ్స్, ఎక్సేరే కెమికల్స్ తదితరవి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ డిజిఎం రమేష్ బాబు,సిఎస్ఆర్ సూపర్ వైజర్ బొబ్బిలి నరేష్,హెచ్ ఆర్ అడ్మిన్ ప్రశాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

అక్షర దర్బార్,రేగొండ : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో హనుమంతుని శోభ యాత్ర ఘనంగా జరిగింది.మంగళవారం సుమారు 100 మంది హనుమాన్ మాల భక్తులు వీర హనుమాన్ శోభ యాత్రను నిర్వహించారు.హనుమాన్ దీక్ష స్వాములు భక్తి శ్రద్ధలతో నృత్యాలు చేసి హనుమాన్ పారాయణం చేపట్టారు.ముందుగా హనుమాన్ గుడి నుండి ప్రారంభమై గ్రామ వీధుల్లో తిరుగుతూ భక్తి పాటలతో కనువిందు చేశారు.బాల స్వాములు చందనం తో అలంకరించుకుని వీధి వీధిన తిరుగుతూ సందడి చేశారు.మహిళా భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికి దర్శించుకుని కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు కట్ల లక్ష్మారెడ్డి,నిమ్మల విజేందర్, పడాల సమ్మయ్య,దీక్ష స్వాములు పర్ల సురేష్, కుక్కల విష్ణు,గోపు రాం రెడ్డి,ఆకుతోట తిరుపతి,గడ్డం రమేష్,ఈర్ల వెంకటేష్,లాంచాని సంపత్,మసిరగాని రంజిత్,సుంకరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

### మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

అక్షర దర్బార్, పరకాల : పరకాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పరకాల పట్టణ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ కోరారు. మంగళవారం పరకాల పట్టణంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు రాజయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతి ఒక్కరు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ సరిత, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళ గ్రూప్ సభ్యులు, మెప్మా




సభ్యులు, అంగన్వాడి టీచర్లు, 14వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీలో యువతకు పెద్దపీట..

### జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్;; రానున్న ఎన్నికల్లో బీజేపీలో యువతకు పెద్దపీట వేయనున్నట్లు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు మంగళవారం నెక్కొండ మండల బీజేపీ అధ్యక్షుడు నాయిని అనూష అశోక్ అధ్యక్షతన తీకేతండగ్రామపంచాయతీకి చెందిన తేజావత్ వంశీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరగా *వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పరిస్థితులకు పాడుపడే ప్రతి.కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడేకుంటానన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి మెజారిటీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు..ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీజేపీ ఉపాధ్యక్షుడు దామచర్ల రామారావు, ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్ పాల్గొన్నారు



# భక్త ఆంజనేయ స్వామి దేవస్థానంలో అన్న ప్రసాద వితరణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం మల్లక్కపేట గ్రామం లోని బొజ్జం కవిత కిషన్ ల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంబిరు మహేందర్, మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఇఓ వెంకటయ్య, అర్చకులు కాటూరి జగన్నాధాచార్యులు, డైరెక్టర్స్ దొమ్మటి శంకరయ్య , నిట్టె బాలరాజు, బొజ్జం రాజేందర్, నల్ల విష్ణువర్ధన్ రెడ్డి, 250 మంది మాలదారులు అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది.





# ఇందిరమ్మ కాలనీలో సమస్యలను పరిష్కరిస్తా..

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్ నర్సంపేట : పట్టణంలోని 4వ వార్డు సర్వాపురం ఇందిరమ్మ కాలనీ వాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం నర్సంపేట పట్టణంలోని సర్వాపురం నాలుగో వార్డ్ ఇందిరమ్మ కాలనీలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు విషయాలు ప్రజలని అడిగి తెలుసుకుని ఆ ప్రాంత ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలంలోపు రోడ్ల నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చాడు. కాలనీలోని చేతి పంపు బోరింగును తక్షణమే రిపేర్ చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ,రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

# నాగయ్య పల్లె చెరువులో అక్రమంగా మొరం తరలింపు

- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి
- డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్



అక్షర దర్బార్ ఆత్మకూర్ : మండలంలోని నాగయ్య పల్లె చెరువులో గత కొన్ని రోజులుగా ప్రైవేటు వ్యక్తులు మట్టి దొంగలుగా అవతారం ఎత్తి ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు మట్టిని, మోరాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్య తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డీబీఎఫ్ ఆధ్వర్యంలో నాగయ్య చెరువు వద్ద ధర్నా చేసి పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, సిఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,ఇరిగేషన్ ఏఈ జ్యోతి రాణిలకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎస్సై తిరుపతి, ఆర్ఐ జ్యోతి, ఇరిగేషన్ సిబ్బంది రాజ, రెవెన్యూ సిబ్బంది తాళ్ల రవి తదితరులు చెరువు తవ్వకపు మట్టి పనులను ఆపి వేయించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుండాల క్రాంతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు గుండాల నగేష్,మాజీ ఉపసర్పంచ్ పోగుల సుగునాకర్, డిబీఎఫ్ నాయకులు గిన్నారపు ప్రసంగి,మాదాసి రాజు,గిన్నారపు మస్తాన్,మాదాసి సూరయ్య, మాదాసి బిక్షపతి, గుండాల లక్ష్మి,మాదాసి కొమరమ్మ,మాదాసి సరోజన పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న బైక్

- వ్యక్తి అక్కడికక్కడే మృతి
- తొర్రూరులో ఘటన

అక్షర దర్బార్, తొర్రూరు : లారీని ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పర్వతగిరి మండలంలోని ఈదుల గడ్డ తండాకు చెందిన ధరావత్ రాందాన్ (45) తన ద్విచక్ర వాహనంపై తొర్రూరు నుండి తిరుమలగిరి వైపు వెళుతున్నారు. ఈ క్రమంలో ముందుగా వెళుతున్న కారును ఓవర్ టేక్ చేసే ప్రయత్నంలో రాందాన్ ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో అతను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య మంగమ్మతో పాటు ముగ్గురు కుమారులు శ్రీధర్, మధుకర్, సతీష్ ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి పెద్ద కుమారుడు శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

# దుర్గమ్మ ఉత్సవాల్లో వద్దిరాజు



అక్షర దర్బార్, తొర్రూరు : మండలంలోని టీక్యాతండా, ఎర్రసోమ్లా తండాల్లో మాజీ వార్డు కౌన్సిలర్ గుగులోత్ శంకర్ నివాసంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర దుర్గమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొని సందడి చేశారు. దుర్గమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షులు సీతారాములు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, మాజీ వార్డు కౌన్సిలర్లు నాగరాజు, జంపా, సింగిల్ విండో డైరెక్టర్ జనార్దన్ రాజు, మాజీ సర్పంచ్ విజయకుమార్, నాయకులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

అక్షర దర్బార్, పరకాల : కాళేశ్వరంలో ఈ నేల 15 నుండి 26 వరకు జరిగే సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు నడువుతున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పరకాల నుండి కాళేశ్వరంకు రోజుకు 10 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు తెలిపారు. ఈ పుత్యేక బస్సులకు చార్జీలు పరకాల నుండి కాళేశ్వరం పెద్దలకు రూ.190, పిల్లలకు రూ.110గా నిర్ణయించినట్టు తెలిపారు. భక్తులందరు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9705479088, 7382 926774 నంబర్లకు ఫోన్ చేయవచ్చని కోరారు.

### భూపాలపల్లి నుంచి..



అక్షర దర్బార్, కాటారం : ఈ నెల 15 నుంచి 26 వరకు కాళేశ్వరం లో జరుగనున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు భూపాలపల్లి డిపో మేనేజర్ ఎ.ఇందు ఒక ప్రకటనలో తెలిపారు. సరస్వతీ పుష్కరాలు సందర్భంగా భూపాలపల్లి బస్టాండ్ నుంచి కాళేశ్వరం వరకు రోజూ 47 రెగ్యులర్ సర్వీసులతో పాటు అదనంగా 70 ప్రత్యేక బస్సులతో మొత్తంగా 130 బస్ ట్రిప్పులు నడపనున్నట్లు వెల్లడించారు.

### బస్సు టికెట్ ధరలు ఇలా

భూపాలపల్లి టూ కాళేశ్వరంకు ఫుల్ టికెట్ రూ. 120,హాఫ్ టికెట్ రూ. 60 హన్మకొండ టూ కాళేశ్వరం: ఫుల్ టికెట్ రూ.250,హాఫ్ టికెట్ రూ.140ల ధరలను నిర్ణయించినట్లు వెల్లడించారు.పుష్కరాలకు వచ్చే ప్రయాణికులు ఈ ప్రత్యేక సదవకాశాన్ని వినియోగించుకొని కాళేశ్వరుని దివ్య దర్శనం చేసుకోవాలని ఆమె సూచించారు. మహాలక్ష్మి పథకం కూడా ఈ సేవలకు వర్తించనున్నట్లు డిపో మేనేజర్ ప్రకటించారు.